నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శుక్రవారం 1డిసెంబర్ 2023 FRIDAY, DECEMBER 1, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 8



నిజామాబాద్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు వీల్‌చైర్‌లో వస్తున్న వృద్ధురాలు



ఎన్నికల విధులు ముగించుకుని వస్తున్న సిబ్బంది



నీలా పోలింగ్ కేంద్రం వద్ద సాయంత్రం బారులు తీరిన జనం (సాయంత్రం 5గంటల సమయంలో)

# ఓటెత్తిన చైతన్యం

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- ఉదయం నుంచే ఓటర్ల బారులు
- ఉత్సాహంగా తరలివచ్చిన మహిళలు, వృద్ధులు, యువత
- అక్కడక్కడ చెదురు మదురు ఘటనలు
- కుటుంబ సమేతంగా వచ్చి ఓటేసిన అభ్యర్థులు
- ఈవీఎంలలో నిక్షిప్తమైన ప్రజా తీర్పు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- ఎల్లుండే ఓట్ల లెక్కింపు.. తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**ప్రజా చైతన్యం వెల్లివిరిసింది.** అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు 68.30 శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ గడువు ముగిసే సమయానికి ఇంకా లైన్లలో ఉండడంతో కొన్నిచోట్ల ఓటింగ్ ముగిసే సమయానికి రాత్రి ఏడు గంటలు దాటింది. బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాల్కొండ, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, జుక్కల్, బోధన్ నియోజకవర్గాల్లో పోలింగ్ బాగానే నమోదు కాగా నిజామాబాద్ అర్బన్‌లో తక్కువగా నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మహిళలు, వృద్ధులతో పాటు యువ ఓటర్లు ఉత్సాహంగా కదిలొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటేశారు. గెలుపు తమదేనని ఓటేసినంత అనంతరం ధీమా వ్యక్తం చేశారు. అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నా పోలీసులు రంగంలోకి దిగి అల్లరి మూకలను చెదరగొట్టారు. ఈవీఎంలలో నిక్షిప్తమైన ప్రజా తీర్పు.. ఈ నెల డిసెంబర్ 3న వెలువడనున్నది.

– నిజామాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

లోపలి పేజీల్లో




సాయంత్రం 5 గంటల వరకు..

